తండ్రిని చంపిన తనయుడు

అడ్డువచ్చిన మామను సైతం..

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 27: కుటుంబ కలహాలతో కన్నకొడుకు తండ్రిని అతికిరాతకంగా చంపేశాడు. అడ్డువచ్చిన మామను సైతం కడతేర్చాడు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సాయంత్రం ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం లక్ష్మీనారాయణ(55) తన కటుంబంతో కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ బాబుల్‌రెడ్డినగర్‌లో నివాసముంటున్నాడు. ఇతడి కుమారుడు రాకేశ్(24) డ్రైవింగ్ చేస్తుంటాడు. లక్ష్మీనారాయణ తన ఇంటిని అమ్మకానికి పెట్టాడు. ఇంటిని కొనేందుకు ఓ పార్టీ వచ్చి టోకెన్ డబ్బులు ఇచ్చింది. అప్పటి నుంచి ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నాయి. శనివారం సాయంత్రం మరోసారి గొడవ జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో రాకేశ్.. తండ్రి లక్ష్మీనారాయణపై ఇనుప రాడుతో దాడి చేశాడు. ఆపేందుకు ప్రయత్నించిన మామ శ్రీనివాస్(60)పై సైతం దాడికి దిగాడు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారొచ్చి.. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణ, శ్రీనివాస్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ వారిద్దరూ చనిపోయారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కురువ లక్ష్మి.. గంజి అయజ్‌కుమార్ .. చర్లపల్లి వినయ్‌కుమార్

వేర్వేరు ప్రాంతాల్లో పలువురు అదృశ్యం

బంజారాహిల్స్, జనవరి 27: భర్తతో గొడవపడిన భార్య ఇంట్లోని నగదును తీసుకుని అదృశ్యమైంది. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. షేక్‌పేట సమీపంలోని వినాయక్‌నగర్‌లో ఉంటున్న వెంకటాద్రి ఓ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా భార్య కవితతో విభేదాలు నడుస్తున్నాయి. ఇటీవల ఫైనాన్స్ సంస్థ నుంచి రూ.7.83 లక్షల రుణం తీసుకున్న వెంకటాద్రి..రూ. 4.70 లక్షలను బెడ్రూంలోని అల్మారాలో పెట్టాడు. శుక్రవారం డ్యూటీకి వెళ్లిన వెంకటాద్రి రాత్రి ఇంటికి తిరిగి వచ్చి చూడగా భార్య కవిత, కొడుకు కార్తీకేయగౌడ్ కనిపించలేదు. అల్మారాలో ఉంచిన నగదు కూడా లేదు. శనివారం వెంకటాద్రి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తు చేపట్టారు.

ఇంట్లో ఎవరికీ చెప్పకుండా..

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 27: ఓ మహిళ ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి కనిపించకుండాపోయింది. మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల కథనం ప్రకారం.. కురువ గోపాల్, లక్ష్మి(35) దంపతులు మధుబన్ కాలనీ సాయినగర్‌లో ఉంటున్నారు. వీరికి కుమార్తె, కుమారుడు సంతానం. ఇంట్లో చిన్న చిన్న తగాదాల కారణంగా లక్ష్మి డిసెంబర్ 11న ఇంట్లో నుంచి వెళ్లిపోయింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని దుర్గానగర్‌లో చర్లపల్లి వినయ్‌కుమార్(27) నివాసముంటున్నాడు. జనవరి 20న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మైలార్‌దేవ్‌పల్లి ప్రాంతానికి చెందిన గంజి అయజ్‌కుమార్(22) ఆటో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. డిసెంబర్ 27న ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కొలత తగ్గితే.. కొరడాయే

తూనికలు, కొలతల్లో మోసాలపై లీగల్ మెట్రాలజీ ప్రత్యేక దృష్టి

ఈ ఆర్థిక సంవత్సరంలో 639 మంది వ్యాపారులపై కేసులు

రూ. 70 లక్షల జరిమానా

మేడ్చల్, జనవరి 27 (నమస్తే తెలంగాణ): తూనికలు, కొలతల్లో మోసాలపై లీగల్ మెట్రాలజీ శాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో వివిధ మోసాలకు పాల్పడిన మొత్తం 639 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసి రూ. 70 లక్షల జరిమానాలను విధించింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరంలో తూనికలు, కొలతలు ముద్రల ద్వారా ప్రభుత్వానికి రూ. కోటి 79 లక్షల ఆదాయం లభించింది. ప్రాథమికంగా వ్యాపారస్తులు వినియెగిస్తున్న తూనికలు, కొలతలు సరి చూసి లీగల్ మెట్రాలజీ శాఖ కాల పరిమితిని అనుసరించి ప్రతి సంవత్సరం లేదా రెండు సంవత్సరాలకొకసారి తూనికలు, కొలతలపై అధికారిక ముద్రలు వేస్తుంది. లీగల్ మెట్రాలజీ శాఖ నిర్వహించే తనిఖీల్లో ముద్ర లేకపోతే జరిమానాతో పాటు వ్యాపారం చేసే దుకాణాలను సీజ్ చేసే అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు. వివిధ రకాల వస్తువులపై ముద్రించిన ధర కంటే మించి విక్రయించిన వ్యాపారులపై ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో లీగల్ మెట్రాలజీ శాఖ చర్యలు తీసుకుంటుంది. ఆన్‌లైన్, టెలిఫోన్ ద్వారా లేదా లిఖిత పూర్వకంగా లీగల్ మెట్రాలజీశాఖకు ఫిర్యాదు చేస్తే సమస్యను పరిష్కరించి తీసుకున్న చర్యలను ఫిర్యాదుదారుడికి తెలియజేస్తారు. ఫిర్యాదుల కోసం టెలీ ఫ్రీ నంబర్ 1860425333, సెల్ నంబర్ 9398977514కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా లీగల్ మెట్రాలజీ శాఖ అధికారి సత్యనారాయణ సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న లీగల్ మెట్రాలజీ కార్యాలయానికి వచ్చి కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు.

పక్కదారి పడుతున్న డొమెస్టిక్

నగరవ్యాప్తంగా తనిఖీలు..

230 గృహావసర సిలిండర్లు సీజ్

134 మందిపై కేసులు

సిటీబ్యూరో, జనవరి 27 (నమస్తే తెలంగాణ) : జిల్లాలో గృహ అవసరాల కోసం ప్రభుత్వం రాయితీపై పంపిణీ చేస్తున్న గ్యాస్ సిలండర్లు పక్కదారి పడుతున్నాయి. కొందరు గ్యాస్ ఏజెన్సీల సహాయంతో కమర్షియల్ సిలిండర్లు వాడాల్సిన చోట డొమెస్టిక్ వాడుతున్నట్లు గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో గుర్తించారు. ఈ క్రమంలో జిల్లాలోని అనేక ప్రాంతాల్లోని హోటళ్లు, హాస్టళ్లతో పాటు పలు వ్యాపార సముదాయాల్లో పౌరసరఫరాల శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మొత్తం 230 డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు అక్రమంగా వాడుతున్నట్లు గుర్తించి, వాటిని సీజ్ చేశామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రమేశ్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 134 మందిపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు శనివారం మెగాస్టార్ చిరంజీవిని ఆయన నివాసంలో కలిసి అభినందించారు. కార్యక్రమంలో చాంబర్ ప్రెసిడెంట్ ఏఎం రత్నం, సెక్రటరీ జేవీ. మోహన్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ పి. విజయ వర్మ, మంతా శ్రీనివాస్, ఈసీ మెంబర్స్ రవీంద్ర గోపాల, వర ప్రసాద్, ఈశ్వర్ రావు, శీను తదితరులు పాల్గొన్నారు. -సిటీబ్యూరో

మాయమాటలు చెప్పి.. మోసం

సిటీబ్యూరో: షాదీ డాట్‌కామ్ ద్వారా ఓ యువతిని పరిచయం చేసుకొని.. మాయమాటలతో మోసం చేసిన మోసగాడిని సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్టు చేశారు. డీసీపీ శిల్పవల్లి కథనం ప్రకారం.. విజయవాడ, తాడేపల్లికి చెందిన మద్దుగారి చంద్రకాంత్ తెలుగు షాదీ డాట్‌కామ్‌లో పేరు నమోదు చేసుకొని.. నగరానికి చెందిన ఓ యువతిని పరిచయం చేసుకున్నాడు. తనను తాను డాక్టర్‌గా పరిచయం చేసుకొని.. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటకలో వైద్యశాలలను స్థాపించనున్నట్లు తెలిపాడు. ఇందుకు కొంత డబ్బులు కావాలని చెప్పి.. సదరు యువతికి మాయమాటలు చెప్పాడు. దీంతో ఆమె అతడికి రూ. 6 లక్షల వరకు ఆన్‌లైన్ ద్వారా పంపి మోసపోయింది. సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు మోసాలకు పాల్పడుతున్న చంద్రకాంత్‌తో పాటు అతడి భార్యను అరెస్టు చేశారు.

23 ఇన్‌స్పెక్టర్లు.. 8 మంది ఎస్‌ఐల బదిలీ

సిటీబ్యూరో, జనవరి 27 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో భారీగా ఇన్‌స్పెక్టర్ల బదిలీలు జరిగాయి. కమిషనరేట్ పరిధిలో 23 మంది ఇన్‌స్పెక్టర్లు, 8మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీచేశారు.

ఓటీపీ పంపించగానే..

బంజారాహిల్స్, జనవరి 27: బ్యాంకు ఖాతాతో పాన్ కార్డు అనుసంధానం చేసుకోవాలంటూ నమ్మించిన ఆగంతకులు.. ఓ వృద్ధురాలి అకౌంట్ నుంచి డబ్బులు కాజేశారు. ఈ ఘటన ఫిలింనగర్ పీఎస్ పరిధిలో జరిగింది. గుల్షన్ కాలనీలో నివాసముంటున్న జోహ్రా నస్రీన్(64)కు గుర్తుతెలియని వ్యక్తి నుంచి మెసేజ్ వచ్చింది. ఆమె లింక్‌ను ఓపెన్ చేసి వివరాలు నమోదు చేశారు. ఓటీపీలు పంపించగానే ఆమె అకౌంట్‌లోంచి రూ.36,700 మాయమయ్యాయి.

పోలీసుల కండ్లు కప్పి..తప్పించుకొని

ఖైరతాబాద్, జనవరి 27 : పోలీసుల కండ్లు కప్పి ఓ నిందితుడు పారిపోయాడు. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ బీభత్సం సృష్టించిన నిందితుడిని శుక్రవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. అతడిని పోలీసుల పహారా మధ్య చికిత్స కోసం గాంధీ దవాఖానలో చేర్పించగా, అక్కడి నుంచి జారుకున్నాడు. చార్మినార్‌కు చెందిన అమీర్ అలీ కొంత కాలం కిందట జూమ్ యాప్ ద్వారా కారును బుక్ చేసుకున్నాడు. అది తిరిగి ఇవ్వకపోవడంతో ఆ సంస్థ సిబ్బంది అతడి కోసం గాలిస్తున్నారు. శుక్రవారం రాత్రి కారు యజమాని మోహన్‌రెడ్డి, అతడి సిబ్బంది ఎస్ఆర్‌నగర్‌లో ఓ హోటల్‌లో టీ తాగుతుండగా, సదరు కారులో వెళ్తున్న అమీర్ అలీని గుర్తించారు. వెంటనే అతడిని ఆపే ప్రయత్నం చేయగా, కారు వేగం పెంచి అక్కడి నుంచి ముందుకు కదిలాడు. అదే క్రమంలో కారు యజమాని, సిబ్బంది అతడిని వెంబడిస్తుండగా, తప్పించుకునే ప్రయత్నంలో పంజాగుట్ట మెట్రో స్టేషన్ వద్దకు రాగానే ర్యాష్ డ్రైవింగ్ చేశాడు. ఈ ఘటనలో పలు వాహనాలు దెబ్బతినగా, పలువురికి గాయాలయ్యాయి. స్థానికులు అతడిని వెంబడించి పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. అయితే పోలీసుల దర్యాప్తులో అమీర్ అలీ జూమ్ యాప్ ద్వారా కారు తీసుకొని తిరిగి యజమానికి ఇవ్వకుండా తప్పించుకొని తిరుగుతున్నట్లు గుర్తించారు. స్థానికుల చేతిలో గాయపడిన అమీర్ అలీని పోలీసులు చికిత్స కోసం గాంధీ దవాఖానలో చేర్పించారు. ఆ సమయంలో అక్కడ పోలీసుల పహారా కూడా ఉంచారు. అయినప్పటికీ అందరీ కండ్లు కప్పి నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లు పంజాగుట్ట డీఐ క్రాంతికుమార్ తెలిపారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశామన్నారు.

కల్తీ నెయ్యి తయారు చేస్తున్నారిలా..

మలకపేట, జనవరి 27: కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై సౌత్ ఈస్ట్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. కల్తీ నెయ్యి తయారీకి ఉపయోగించే 25 కిలోల ఇడ్లీ, దోశ పిండి, గడువు ముగిసిన 8 స్వస్తిక్ బ్రాండ్ నెయ్యి టిన్నులు, ఎస్ఎం నెయ్యి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ నవీన్ కథనం ప్రకారం..మూసారాంబాగ్‌లోని వాంబే కాలనీ పక్కన నివాసముండే అర్ముగం శివనాగేశ్వర్ ఈశ్వర్ ట్రేడర్స్ పేరుతో తొమ్మిదేండ్లుగా శాలివాహననగర్‌లో కల్తీ నెయ్యి తయారీ కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఇడ్లీ, దోశ పిండితో తయారు చేసిన వెన్నలో వాసన కోసం గడువు ముగిసిన స్వస్తిక్ బ్రాండ్ నెయ్యిని కలిపి 250, 500 గ్రాముల ప్యాకెట్లలో నింపి విక్రయిస్తూ ప్రజలను మోసం చేస్తున్నాడు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై దాడిచేసి, గడువు ముగిసిన నెయ్యి టిన్నులు, 25 కిలోల ఇడ్లీ, దోశ పిండిని, కల్తీ నెయ్యి, గడువు తీరిన ఎస్ఎం నెయ్యి ప్యాకెట్లను, లేబుళ్లులేని నెయ్యి టిన్‌లను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని మలకపేట పోలీసులకు అప్పగించారు.

బంధువుల ఇంటికి వెళ్లొచ్చేసరికి ..

బంజారాహిల్స్, జనవరి 27: బంధువుల ఇంటికి వెళ్లివచ్చేసరికి ఇంట్లో చోరీ జరిగింది. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రోడ్ నం. 12లోని ఎన్‌బీటీనగర్‌లోని పోచమ్మ దేవాలయం వీధిలో నివాసముంటున్న నరేశ్ శుక్రవారం మధ్యాహ్నం తన తల్లితో కలిసి పాతబస్తీలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లాడు. రాత్రి తిరిగి వచ్చేసరికి.. బీరువాల తాళాలు పగలగొట్టి ఉన్నాయి. రూ. 32 వేల నగదు కనిపించలేదు. నరేశ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ప్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్రః శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING

★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్

★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం॥ గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

భూగర్భ జల పరిశోధన

★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్రః 9490079964, 8179113038. NT-313080

PEST CONTROL

★ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, శానిటైజర్ స్ప్రే, బెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/-, చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-313179

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

LIC AGENCY

★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్రః ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

BUSINESS OFFER

★శుభవార్త! మీ పెట్టుబడికి 5 yrs.కు డబుల్ ఇస్తాము. సెక్యూరిటీగా ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయబడును. రిటైర్డ్ ఉద్యోగస్తులకు ప్రత్యేక ఆఫర్ కలదు. Ph: 7842227399. NT-313086

★Profit! Profit! Profit! కల్వకుర్తిలో రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి, 605 గజాల ప్లాట్ మీ సొంతం చేసుకోండి & 15 లక్షలు క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్రః 9880005588. NT-319804

HOME TUTIONS

★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్రః 9949520296, 7981467036, 9700006699. NT-319227

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: 19/04-రామేశ్వరం 24 శ్రే॥; ★కాశీ యాత్ర-13/03, 23/03, 18/04, 23/04, 04/05, 19/05, 23/05, 02/06; ★ముక్తినాథ్ యాత్ర-28/03, 25/04; ★చార్‌ధామ్-12/05, 23/05, 26/05; ★అమరనాథ్-02/07, 16/07 @ 9908844377. NT-313879

★29/02-రామేశ్వరం, కన్యాకుమారి, అరుణాచలం 10 రో॥, 22 యా॥; ★16/03-కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04-కాశీలో 9 వి॥; ★27/04-అష్ట వినాయకులు; ★09/05-భువనేశ్వర్, కలకత్తా, గంగాసాగర్; ★02/06-బద్రీ, కేదార్ యాత్రలకు సంప్రః భాస్కరరావు, Ph: 9848486847. NT-313986

దర్శనం టూర్స్ & ట్రావెల్స్

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05-చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్రః 8121682275 / 9849747093. NT-319666

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ॥గ॥ కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్రః 6309771255 NT-320380

PLOT FOR SALE

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★Yoshitha Premium 9th Project Investment Villa Plots Sangareddy, Sadashivpet, Budera, Zaheerabad Commercial 100 Feet Road, DTCP, RERA Approved. Rs. 8,499/- & 29,999/- per Sq.yard. Genuine Buyers only Call: 9059163247. NT-313989

★షాద్‌నగర్ టౌన్‌కి అతి సమీపంలో తక్షణ గృహ నిర్మాణానికి అనువైన DTCP/RERA (LP. 226/2023/H) వెంచర్‌లో అన్ని సదుపాయాలతో డైరెక్ట్ కంపెనీనందు ప్లాట్లు గజం: 6,999/- & 9,999/-. ఫ్రీ విజిట్స్: 8897390163. NT-319813

★100 ఫీట్ల రోడ్ ఫేసింగ్‌తో HMDA & RERA వెంచర్ @ ఆదిభట్ల TCS, కొంగరకలాన్ పాక్స్‌కాన్, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు దగ్గరలో విల్లా ప్లాట్లు కలవు. 9052096001. NT-319348

★ఇబ్రహీంపట్నంనందు HMDA, RERA అప్రూవల్‌తో డెవలప్ చేయబడిన వెంచర్‌నందు ప్లాట్లు అమ్మకమునకు కలవు. 150 & 181 గజాల ప్లాట్లు కలవు. 9381239765, 8179212346. NT-313993

★Shamirpet, Medchal Dist., 194 Sq.yards Plot for Sale: Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-313998

★కల్వకుర్తి మున్సిపల్ లిమిట్స్‌లో 605 గజాల ప్లాట్ కేవలం రూ. 10 లక్షలు మాత్రమే మరియు ప్రతినెలా Rs. 10,000/- క్యాష్‌బ్యాక్ పొందండి. సంప్రః 9880005588. NT-319805

★వీరభద్ర స్వామి టెంపుల్ దగ్గర వీరన్నగూడెంలో 180 గజాల ప్లాట్ సిమెంట్ బ్లాక్‌తో బౌండ్రివాల్, 2 గేట్లు & వాటర్ కలెక్షన్‌తో బొంతపల్లి కామన్, గుమ్మడిదల, సంగారెడ్డి. ఫోన్: 9989682521, 9170100500. NT-319814

★అతి చిన్న పెట్టుబడి - రేపు అధిక రాబడి, 121 చ॥ గజాల ప్లాట్ రూ. 2,40,000/- యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు). ప్లాట్ ఉంటే ఆర్థిక ఎదుగుదల... ఆత్మస్థైర్యం. Cont: 8179608180. NT-319672

★గజం కేవలం 5,000/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీకి అతి సమీపంలో, ఇండస్ట్రియల్ పార్క్, సంఘీ టెంపుల్ దగ్గరలో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-313877

★Medchal Plot 133 & 233 Sq.yards, W/F, Near to Highway, Contact Ph: 9849204805. NT-313957

★Upal Peerzadiguda 333 yds. West/South Face & Nadergul 200 yds. East Facing @ Press Colony. Call: 9063214795. NT-311502

★చెంగిచర్ల గ్రామ పంచాయతీ ఎదురు గల్లీ, విద్యాజ్యోతి హైస్కూల్ ప్రక్కన 164 చ॥గ॥ ప్లాట్ నెంబర్ 13 అమ్మబడును. సంప్రః 9494463221. NT-319351

HMDA PLOTS

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

LAND FOR SALE

★గుడిపల్లి గ్రా॥ & మం॥, నల్లగొండ జిల్లా, సాగర్ మెయిన్ రోడ్‌కి 4 కి.మీ. దూరంలో 4 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. 9703270111, 7995165199. NT-319703

FLAT FOR SALE / RENT

★2 Newly Constructed 2BHK East Facing Flats for Sale and/Rent with Water, Lift & Generator in Prime Location, Sai Vinayak Nagar, Nagaram, Rampally, Secunderabad. 9848052015. NT-313994

FLAT FOR SALE

★యాదాద్రి పుణ్యక్షేత్రానికి దగ్గర లగ్జరీ సూట్ రూమ్స్, 1BHK, 2BHK, త్వరలో ప్రారంభం ఓపెన్ ప్లాట్లు కలవు, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-314489

★Filmnagar, Road No: 9, Each Floor one 3BHK 2350 Sft East Facing Deluxe Flat, Parking + 5 Floors, Ready For Occupation. Ph: 9394837900, 8884223388 NT-380

★Neredmet Near Ramakrishna Puram MMTS Rly Stn. 2&3 BHK Dlx Flats. Ready For Occupation, Community of 75 Flats. Ph: 9849529518, 9440148865. NT-379

★Masabtank: E/F, 3 BHK (1520 S.ft.) Flat, 3 Attached Bathrooms, 100% Vastu, Quality Interiors, Well Ventilated, Cupboards, 2 Balconies, 2 Parkings, CCTV: 8130802244. NT-319423

PROPERTY FOR SALE

★3 BHK Semi-furnished Flat for Sale: Shweta Aryan Complex, Block-A, 1950 Sq.ft., West Facing, Gated Community with all Amenities, 1.25 Cr. Negotiable. Pipe Line Road, Jeedimetla, Hyderabad, Mob: 9573145740, 9618517952. NT-08535

HOUSE FOR SALE

★Shivanandapuri Colony, Nagaram, ECIL, G+1 2BHK, +2BHK W/f 150 yds., 2400 Sft., 1.20 Cr. N/S 175 yds., 2800 Sft., 1.40 Cr. 100% V, Ready to Occupy. Ph: 9394837211, 9676621311. NT-329

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

★121 Sq.y, 2BHK Manjeera Water, Bore Water, 85 Lacks Negotioble, Chandragiri Colony, Safilguda, Secunderabad. Phone: 7036446396. NT-319426

FOR LEASE

★For Lease Hitec City Main Road, 1st Floor Commercial Space, 2200 Sq.ft. Store/ Shop. 9885979409 whatsap. NT-08584

WANTED

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం॥ to 40 సం॥. Cont: 9912626799. NT-319244

★Required Experienced Store's Incharge-Male, Admin. Officer-Male, Students Co-ordinator-Female, Anatomy Teaching Faculty for Dental Students. Email CV to pmidsrc1@gmail.com, Visit Panineeya Dental College by 3rd February. Ph: 040-24141177, 9393166662. NT-313999

★CASTALL TECHNOLOGIES @ Hyderabad Wants to recruit ఫ్యాక్టరీ హెడ్, CNC ఇంజినీర్లు, Quality, Die Design Engineers & Fresh Engineering Graduates, Diploma & ITI as Company Trainees. Contact: hr@castalltech.com or 9959223631. NT-46779

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్రః 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్రః 9392663777, 9246663777, 9290003999. NT-313878

★Wanted Mechanical/Civil Engineers upto 5 years Experience any where india@14-18K PM. mail: ztvpltd@gmail.com. Contact: 040-27904033/34, 9849001291. Zen Tanks and Vessels Pvt. Ltd. NT-313980

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899. NT-319424-AII

టైలర్స్ & కటింగ్ మాస్టర్స్ కావలెను

★యూనిఫామ్స్ స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటుకు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతీ నగర్, కొత్తపేట. Ph: 9346127174 / 9393109500. NT-313